31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 01 మార్చి 2026 పేజీలు : 8

## ఆధ్యాత్మిక కేంద్రంగా ధర్మపురిని తీర్చిదిద్దాం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 28 :** ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పూర్తి స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చుతామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం ధర్మపురిలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సభ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. తుని పీఠాధిపతులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వాముల వారి ఆశీస్సులతోఈరోజు నిర్వహించే కళ్యాణోత్సవ -2లో



-నాటీ గద్దర్ కలలు నిజం చేసే ఛాన్స్

-పెద్దపల్లి నుంచే విప్లవ వీరుల గుర్తింపు

-బెల్లంపల్లి వరకు కార్మికలోకం తోడు

-పార్లమెంటు పరిధిలో విస్తృత ప్రచారం

-విద్యార్థి నేతగా,తిరుపతి సార్ గా గుర్తింపు !!

వందలాది మందిని తమ బిడ్డలను పార్టీకి అందించి నా చరిత్ర కలిగిన ప్రాంతం నుండి బ్యాలెట్ మార్గాన్ని ఎంచుకోవడం పట్ల ప్రజలు స్వాగతిస్తున్నారు .పీపుల్స్ వార్ పార్టీని వదిలి గద్దర్ బయటికి వచ్చిన తర్వాత ఎన్నికల ప్రతిపాదనతో పెద్దపల్లి పార్లమెంటు నుండి ఎస్సీ స్థానం నుండి గద్దర్ పోటీ చేస్తారని ఊహాగానాలు జరిగాయి .దానికి గద్దర్ సైతం ఎన్నడు ఖండించలేకపోయారు.మీరంతా సరే అంటే ఎప్పుడో ఒక రోజు తాను పార్లమెంటులో అడుగు పెట్టాలని కలలుగంటూనే కన్ను మూశారు..ఇప్పుడు ఆ లోటు తీర్చడానికి వచ్చిన -2లో

# దేవ్‌జీకి పెద్దపల్లి ఎంపీగా పిలుపు !

**(కట్టా నరేంద్రాచారి సీనియర్ జర్నలిస్టు)**
బుల్లెట్ మార్గాన్ని వదిలిన మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు దేవుజి ని పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ స్థానం పిలుస్తున్నది.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రతిపల్లె పీపూల్స్ వార్ తో అనుబంధం ఉన్నదే.ఆలాంటి పెద్దపల్లి నుండి గద్దర్ పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది కానీ,ఆరోగ్యం సరిగా లేక కన్నుమూశారు. దీంతో ఆయనకు దక్కని అవకాశం దేవుజీకి ఈ రకంగా లభించింది.పెద్దపల్లి నుంచి అగ్ర నాయకత్వం వరకు ఎదిగిన వారున్నారు.మారిన పరిస్థితుల్లో బ్యాలెట్ మార్గం వైపు వచ్చేశారు ..నాయకత్వంలోని కీలక నేత గణపతి మినహాయిస్తే దాదాపు అందరూ బయటి ప్రపంచానికి వచ్చేసినట్టే లీగల్ అయినట్టే.. తమ రాజకీయాలను లీగల్ గా నడుపుతామని అంటున్న మావోయిస్టు పార్టీ నాయకత్వం లొంగిపోయిన సమయంలో ఇతర సమయాల్లో మీడియా కి ఇచ్చిన ఇంటర్వ్యూలలో పరోక్షంగా తమ అభిప్రాయాలను,ఎన్నికలపై రాజకీయ పార్టీలపై అభిప్రాయంగా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అవన్నీ కూడా ఎన్నికల్లో నిలబడేందుకే సంకేతాలుగా అందిస్తున్నాయి .శ్రీకాకుళంలో దెబ్బతిన్న పార్టీ ఎమర్జెన్సీ తర్వాత కరీంనగర్ జిల్లాలో పురోగమించింది ..పురుడు పోసుకున్న అన్నలపార్టీ ఈ గడ్డపై నిలబడింది .ఇంకా చెప్పాలంటే పెద్ద పెల్లి జగిత్యాల గడ్డ నుండి భారతదేశానికి విప్లవోద్యమ నాయకత్వాన్ని అందించిన చరిత్ర ఈ రెండు ప్రాంతాలదే .కటోరమైన నిర్బంధాన్ని ఎదుర్కొన్న ప్రాంతం




### నేత్రపర్వంగా
## లక్ష్మీ నర్సింహస్వామి కళ్యాణం



-వేలాదిగా తరలివచ్చిన భక్తులు
-మారుమోగిన గోవింద నామస్మరణ
-భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్ర వరి 28 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన నవ నరసింహ క్షేత్రాల్లో ఒకటైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవా లు భాగంగా ముఖ్యఘట్టమైన స్వామివారి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో గోధుమ ముహూర్తాన అందంగా అలంక రించిన స్వామి వారి కల్యాణ వేదికపై ముగ్గురు స్వాములను ఆసీనులను చేసి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు కళ్యాణాన్ని తిలకించడానికి వేలాదిగా భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చారు. స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా తిలకించి స్వామివారాలకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పిం చారు. భక్తులకు ఎటువంటి -2లో

### రోడ్డు ప్రమాదాల నివారణపై
## విస్తృతంగా అవగాహన




### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో "ఆరైవ్..ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ మరియు ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజులో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని, ఈ రోడ్డు ప్రమాదాలు, వాటి -2లో

# దేవుజీకి పెద్దపల్లిఎంపీగా పిలుపు.!

**మొదటి పేజీ తరువాయి....** అవకాశం గా ఆ పార్టీ అగ్ర నాయకుడైన దేవుజి పెద్దపెల్లి ఎస్సి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తే సానుకూల ఫలితం వస్తుందని అభిప్రాయపడుతున్నారు .పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అన్ని గ్రామాల్లోనూ మావోయిస్టు పార్టీకి ఆదరణ తగ్గలేదు.రెండు తరాల విప్లవ రాజకీయలు తెలిసిన వందల వేలాదిగా సానుభూతిపరులు ఉన్నారు .విప్లవ వీరులు గా మరణించిన కుటుంబాలు ఓ 100 వరకు ఉంటాయి .ఇటు అమరవీరుల కుటుంబాలు ఇప్పటికీ చెదిరిపోని సానుభూతిపరులు సింగరేణి కోల్బెల్ట్ తో పాటు రైతుకూలీ సంఘాలు ,తీంబ తీఎశ్రీ,రైతాంగ ఉద్యమాలు అందులో పనిచేసి అమరులైన వారు వారి బంధువులతో సహా పార్టీ పట్ల అభిమానం కలిగిన వేల సంఖ్యలో ఉన్న వారంతా రేపు జరగనున్న బ్యాలెట్ ఎన్నికల వైపు నిలిచే అభ్యర్థికి పూర్తిగా సపోర్ట్ చేస్తారనడంలో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు .తాజాగా దేవిజి రెండుసార్ల తన మాటల్లో రాజకీయాల కొనసాగిస్తామనడం పెద్ద పెల్లి పార్లమెంట్ స్థానం ఎస్సీ కావడం ఇక్కడి స్థానం నుండి దేవుజీ పోటీ చేస్తే ఆయనకు అసలు ఎగిరే ఉండదని అంటున్నారు .గద్దర్ కలలు కన్నా పెద్దపెల్లి పై దేవజీ మావోయిస్టు పార్టీ బ్యాలెట్ జెండా ఎగరవేస్తారని చర్చ మొదలైంది .మావోయిస్టు పార్టీ దళ కమాండర్ నుండి సిసి నెంబర్ వరకు అందరిదీ కూడా ఒకే మాట ఒకే బాటగా నిలబడి లీగల్ రాజకీయాలు నడుపుతామంటున్నారు .భారత దేశంలో వివిధ రాష్ట్రాల్లో విస్తరించిన మావోయిస్టు పార్టీ ఆకాశమెత్తు ఎదిగి అదే స్థాయిలో పతనం అవుతూ వచ్చింది స్వయంగా ఆ పార్టీ అనేకసార్లు రాసుకున్న డాక్యుమెంట్లలో ఆయుధాన్ని పట్టేందుకు ప్రజలు సిద్ధంగా లేరని రిక్రూట్మెంట్లు ఆగిపోయాయని మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం తెలిపింది.మొదట్లో విభేదించిన వారందరూ కూడా క్రమంగా వేణుగోపాలరావు బాట పట్టి బహిరంగ సమాజానికి విచ్చేశారు ..2000 నుండి దాదాపు అడవికి ప్రాంతమైన మావోయిస్టు పార్టీ మహారాష్ట్ర చత్తీస్గడ్ జార్ఖండ్ పశ్చిమ బెంగాల్ బీహార్ ఒరిస్సా లోని అటవీ ప్రాంతాలకే పరిమితమైన ఆ పార్టీ నాయకత్వం దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలో దిగి రాష్ట్రాల సమన్వయంతో క్రమంగా కట్టడం చేస్తూ వచ్చింది. ముందుగా దేశంలోనే తెలంగాణ ప్రాంతంపై 2004 నుండి 9 వరకు పోలీసులు పట్టు సాధించారు.శాంతి చర్చల తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నల్లమల ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో ముఖ్యనాయకుల చిన్నాన్న ,అప్పారావు,మట్ట రవికుమార్ లాంటి వారిని ఖతం చేశారు.అలా దాదాపు మైదాన ప్రాంత దళాలన్నీటికి తుడిచి పెట్టేశారు ఇప్పుడు అదే పరిస్థితి తెలంగాణకు పట్టిన గతి చత్తీస్గడ్ జార్ఖండ్ రాష్ట్రాలకు ఒరిస్సా రాష్ట్రాలకు కూడా పట్టిందని చెప్పాలి .చివరి నక్సలైట్లు ఏరివేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞ చేస్తూ తలపెట్టిన ఆపరేషన్ రెండేళ్ల కాలంలో సీసీ సెక్రటరీ బీఆర్ బస్వరాజ్ సహా శాంతి చర్చల నేతలు గణేశ్ సుధాకర్ చలపతి మాంజా హిడ్మా గుమ్మడి రేణుకా సహా వెయ్యి మందిని హతమార్చిన చరిత్ర బిజెపి పాలక వర్గాల సొంతం చేసుకున్నారు .ఈ సమయంలో ఉక్కిరిబిక్కిరిగా మారిన మావోయిస్టు పార్టీ మిగిలిన అతి కొద్ది మంది నిన్నటికి నిన్న దేవ్జీ, రాజిరెడ్డి, గంగన్న ,దామోదర్ లాంటివారు బయటకు వచ్చారు .1990 నాటికి అప్పటి ప్రభుత్వ లెక్కల్లో 850 మంది సాయుధ నక్సలైట్లు కలిగిన తెలంగాణ ప్రాంతం ఈ గడ్డ నుండి ఇప్పుడు 11 మంది మాత్రమే మావోయిస్టుల్లో మిగిలి ఉన్నారని ,అందులో పది మంది మావోయిస్టులు పోలీసులకు టచ్ లో ఉన్నారని తెలిపారు.కేవలం గణపతి ఒక్కడే మోస్ట్ వాంటెడ్ అంటూ రాష్ట్ర డిజిపి ఇటీవల ప్రెస్ మీట్ లో ప్రకటించారు. తీవ్రమైన వయోభారం నడవలేని స్థితిలో ఉన్న గణపతిని పట్టుకొని తీరుతామంటూ డిజిపి శివధర్ రెడ్డి ప్రకటించడం విశేషం .ఇక ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ మనగడ కచ్చితంగా గడ్డు పరిస్థితి గానే చెప్పాలి .నాడు నక్సల్బరీ గడ్డపై దెబ్బ తిన్న నక్సలైట్ ఉద్యమం శ్రీకాకుళంలో పురోగమించింది.మళ్లీ మూడేళ్ల కాలంలో శ్రీకాకుళంలో దెబ్బతిని ఎమర్జెన్సీ అనంతరం కరీంనగర్ జిల్లాలో పురుడు పోసుకున్న ఉద్యమం ..50 ఏళ్ల కాలములో అనేక మందిని కోల్పోయి అసమాన త్యాగాలతో కోట్లాదిమంది ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మావోయిస్టు పార్టీ. ఇప్పుడు లీగల్ పార్టీ కావడం బ్యాలెట్ మార్గాన్ని ఎన్నుకోవడంతో ఉమ్మడి రాష్ట్రంలోని ఎవరి ప్రాంతాల్లో వారు తమ వారు ఫలానా నాయకుడు రేపు జరగబోయే ఎన్నికల్లో నిలబడతారని ఊహాగానాలు చేస్తున్నారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఆయుధం దించిన అన్నలే నిలబడితే ఓటు వేసి గెలిపిస్తామన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి..!

## కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని మెట్టుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ పరికరాలు ప్రాజెక్టులను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు వారి ఆవిష్కరణలు సృజనాత్మకత కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ వేణుగోపాల్ గూరుదు విశాల్ జ్యోత్స మేడం తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి 28 :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శనివారం స్థానిక కరీంనగర్లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన ప్రధాన కార్యదర్శి దుగ్గలి శ్రీధర్ ల ఆధ్వర్యంలో మేరు కులస్తుచే కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్తులు బీసీ కరీంనగర్ యువజన జిల్లా అధ్యక్షులు మంతెన కిరణ్ మాట్లాడుతూ చేతివృత్తి మీద ఆధారపడిన మేరు కులస్తులకు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం చెంపపెట్టుగా మారిందన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కులస్తులని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని,డబుల్ బెడ్ రూములు అందజేయాలని కోరారు.ముఖ్యంగా కుట్టు పని మీద ఆధారపడి జీవిస్తున్న మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని ,టైలర్ షాపులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు మాడిశెట్టి శ్రీనివాస్ అనిల్ కిషోర్ గోపి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా ధర్మపురిని తీర్చిదిద్దాం

**మొదటి పేజీ తరువాయి....**కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి వ్యాపారులు ఆధ్వర్యంలో పాత టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు కోరకు ఉచిత భోజన పథకాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్ల ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నేత్రపర్వంగా లక్ష్మీ నర్సింహస్వామి కళ్యాణం

**మొదటి పేజీ తరువాయి....**ఇబ్బందులు లేకుండా డిఎస్పి రఘుచందర్ నేతృత్వంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐలు గురక మహేష్, పులిచెర్ల ఉదయ్, మిర్యాల రవీందర్,ఏలూరి కిరణ్, కృష్ణ సాగర్, సతీష్ తదితరులు కల్పించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తలు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన



**మొదటి పేజీ తరువాయి....**వల్ల జరిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వి నియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు.అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం. సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. డిఎస్పి రఘు చందర్, సీ.ఐ లు కరుణాకర్, రవీందర్,ట్రాఫిక్ ఎస్.ఐ పాల్గొన్నారు.

## శభాష్ రాజేందర్ అన్న.. కార్పొరేషన్ ఎన్నికల్లో చాలా పనిచేశారు



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 28 :** కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటే ఉండాలని సీఎం సూచన..కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు చాలా బాగా పనిచేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.శనివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం.. ప్రచారం తీరు.. ప్రత్యేకంగా చేపట్టిన ప్రణాళిక.. ఎన్నికల ఫలితాలు.. తధానంతర పరిణామాలు..కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరగడం.. గతంలో 0 నుంచి 14 సీట్ల వరకు కాంగ్రెస్ పార్టీ ఎదగడం.. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై రాజేందర్రావు ముఖ్యమంత్రితో చర్చించారు. అన్ని విషయాలను ముఖ్యమంత్రి ఓపిగ్గా విన్నారు. రాజేందర్ రావు కు ముఖ్యమంత్రి కొన్ని సూచనలు సలహాలు అందించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ అన్న మీరు చాలా బాగా పనిచేశారు. ప్రజల్లో మీ మీద మంచి అభిప్రాయం ఉంది. పార్టీ గ్రాఫ్ పెంచారు. పట్టుదలతో పని చేస్తూ, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారనీ వెన్ను తట్టి ప్రోత్సహించారు. ఎమ్మెల్యే ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉండి ఇంకా పార్టీ గ్రాఫ్ను పెంచాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వరకు అహర్నిశలు కష్టపడి పని చేయాలని రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి సూచించారు. స్వార్థం లేకుండా పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించారని సీఎం ప్రశంసించారు. కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఎన్నికైన కార్పొరేటర్లను కలుస్తానని, కరీంనగర్కు వచ్చి బహిరంగ సభలో పాల్గొని కరీంనగర్ ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా ప్రకటిస్తామని రాజేందర్ రావు తో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# దేశం గర్వించదగ్గ సివిల్ సర్వంట్ పరికిపండ్ల నరహరి

## -మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నరహరి అనితర సేవలు



రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాల మిస్ట్...9440595494

ఒక సాధారణమైన టైలర్ కుటుంబంలో జన్మించి సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుగులను ఎదుర్కొని భారతదేశం గర్వించదగిన స్థానంలో నిలిచారు శ్రీ పరికిపండ్ల నరహరి, ఐఏఎస్.తను పదవ తరగతి చదువుతున్న రోజుల్లోనే ఐఏఎస్ అధికారి కావాలని దృఢ సంకల్పంతో... ఆ దిశగా అడుగులు వేస్తున్న క్రమంలో అడుగడుగున ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తన తండ్రితో మొదటి సారి ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ కోసం హైదరాబాద్ వెళ్ళినప్పుడు భోజనం చేయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిని ఈ రోజుకు కూడా పలు సందర్భాల్లో ఆయన గుర్తు చేసు కుంటారు. ఎన్ని కష్టాలు వచ్చిన తన గమ్యం ముందర అవి చిన్నగానే కనిపించేవని చెప్పారు.ఇంటి నుండి ప్రతి నెల డబ్బులు పంపించలేని పరిస్థితి ఉండడంతో నెల వారి కర్చులకోసం ట్యూషన్స్ చెప్తూ ఇంజనీరింగ్‌లో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన గొప్పతనం ఆయనది.ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్,(IES)లో ఉత్తీర్ణత సాధించి ఒక సంవత్సరం పాటు సైంటిస్ట్ గా సేవలు అందించారు. ఆర్థిక ఇబ్బందుల వలన ఒక సంవత్సరం పాటు IES ఉద్యోగం చేసి తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రభుత్వ స్టడీసర్కిల్లో పూర్తి స్థాయిలో సివిల్స్ కోసం ప్రిపరేషన్ మొదలు పెట్టారు.2001 లో సివిల్స్‌లో ఆల్ ఇండియా 84వ ర్యాంక్ సాధించి మధ్య ప్రదేశ్ క్యాడర్ IAS అధికారిగా నియమింప బడ్డారు.ఎన్నో ఆశలు, ఆశయాలతో ఆ స్థానంలో నిలిచిన వారు ప్రతి పోస్టింగ్ లో తన మార్క్ పనితనంతో ప్రజల మరియు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మన్ననలు పొందుతున్నారు.మునిసిపల్ కమిషనర్ మొదలుకొని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా మధ్య ప్రదేశ్ లోని ఎన్నో జటిలమైన సమస్యలకు సమాధానంగా నిలిచారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించిన అవార్డులే వారి పని తీరుకు నిదర్శనం.నరహరి హమారా లాడ్లి లక్ష్మి యోజన(బంగారు తల్లి) పథకం రూపొందించారు.బేటీ బచావో – బేటీ పడావో పథకానికి పునాదులు వేసారు.సోషల్ మీడియా ద్వారా గ్రివియన్స్ మొదలుపెట్టిన మొదటి ఐఏఎస్ అధికారిగా నిలిచారు. హరియాలి (హరిత హారం) అనే కార్యక్రమంతో ఒకే రోజు లక్ష మొక్కలని నాటించారు.ఇండోర్ సిటిని స్వచ్ సర్వెక్షన్‌లో క్లీనేస్ట్ సిటి ఆఫ్ ఇండియా గా నిలిపారు.ఇండోర్ జిల్లాని బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా నిలిపారు.గ్వాలియర్ జిల్లాలోని 95 శాతం అన్ని ప్రభుత్వ కార్యాలయా ల్లో మరియు జనసంద్రంగా ఉండే ప్రదేశాల్లో దివ్యాంగులకోసం కచ్చితంగా రాంప్ లు కట్టించారు.స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్ ద్వారా ఒక్క సంవత్సరంలో 36 లక్షల మంది యువకులకు బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పించే కార్యక్రమం చేపట్టారు.నరహరి ఎన్నో రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్నారు.వికలాంగుల కోసం వారు చేసిన సేవలను మరియు స్వచ్ సర్వెక్షన్-ఇండోర్‌కు గానూ కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రపతి అవార్డు అందించారు.ప్రతి సంవత్సరం భారతదేశ ఉత్తమ ఐఏఎస్ అధికారుల లో పలు ఏజెన్సీస్ మరియు ప్రభుత్వం ఇచ్చే జాబితాలో టాప్ 5 ఐఏఎస్ అధికారిగా నిలిచారు.మధ్య ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తు అన్ని విజయాలు సాధించిన ప్రతికి తను పుట్టిన గడ్డకి సేవా చేయాలని ఆలోచనతో తన మిత్ర బృందం ద్వారా ఆలయ ఫౌండేషన్ ని స్థాపించి విద్యా,వైద్య మరియు ఉపాధి రంగాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.మారుమూల గ్రామాల్లో, తండాల్లో మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తు న్నారు.తలసెమ్మియా పిల్లల కోసం రక్తదాన శిబిరాలు వందలాది కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. వెయ్యి మందికి పైగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు,వీల్ చైర్స్,ట్రై సైకిల్స్,వినికిడి యంత్రాలను అందించారు,నిరంతరాయంగా అందిస్తున్నారు.ఎన్నో పాఠశాలల్లో, కళాశాలల్లో,యూనివర్సిటీలలో స్వయంగా వ్యక్తిత్వ వికాసా కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా వేల సంఖ్యలో కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా చేపట్టారు.కార్పొరేట్ కంపెనీలలో యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.బసంతనగర్ లో శంకర వారి సహకారంతో ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి వేలసంఖ్యలో నిరంతరాయంగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.రాజ్యాంగ బద్ధంగా అన్ని అవకాశాలు అందరికీ దక్కాలి, నిర్ణయాత్మకమైన స్థానాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉంటేనే సామాజిక న్యాయం జరుగుతుందని,నాయకులుగా ఎదిగే అవకాశం అందరికి రావాలని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే ఆలోచన ఉన్న యువతకి లీడర్షిప్ ట్రైనింగ్ క్లాసెస్ జన అధికార సమితి ద్వారా నిర్వహిస్తున్నారు.సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా అన్ని అవకాశా లు అన్నివర్గాలు అందిపుచ్చుకొని విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు.నైపుణ్యం కలిగిన యువతీ యువకులకు మరియు బ్యాంకులకు వారధిగా BICCI సంస్థ ఉంటు లోన్లు వచ్చే విధంగా సహకారం అందిస్తు న్నారు.దైవం మానవ రూపేణా అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనం నరహరి ఐఏఎస్.

## ఘనంగా సైన్స్ ఫెయిర్, 'అరైవ్ అలైవ్' కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి 28 :** కోరుట్ల పట్టణంలోని కేరళ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌తో పాటు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. కొందరు విద్యార్థులు తమ ప్రతిభను చిత్రలేఖన రూపంలో ప్రదర్శించగా మరికొందరు స్వయంగా తయారు చేసిన శాస్త్రీయ నమూనాలను వివరిస్తూ సైన్స్ సూత్రాలను వివరించారు. ప్రదర్శనను వీక్షించిన ఎస్సై చిరంజీవి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సైన్స్ ప్రపంచం రోజురోజుకీ అభివృద్ధి చెందుతూ అన్ని రంగాల్లో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నదని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మైనర్ వయస్సు ఉన్న విద్యార్థులు టూ వీలర్ వాహనాలు నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని హెచ్చరించారు. చిన్న వయస్సులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఆరోగ్యపరమైన ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, పెద్దలు చెప్పిన సద్మార్గంలో నడుచుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.అలాగే, కేరళ హై స్కూల్ కరెస్పాండెంట్ భారీ, ప్రిన్సిపాల్ సెలైన్ బారీ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు దేశ అభివృద్ధికి తోడ్పడే బాధ్యతగల పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.

## కిషన్ రావు పేటలో

# ఘనంగా సైన్స్ డే వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా వెల్గ టూర్ మండలం కిషన్ రావుపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భం గా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు తయారు చేసి ప్రదర్శనద్వారా అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం నర్మల గంగన్న మాట్లాడుతూ సర్ సివి రామన్ పుట్టినరోజు సందర్భంగా రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించి న ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామ ని, ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలు చేయాలని,దీని ద్వారా తమలోని సృజనాత్మక బయటకు వస్తుం దన్నారు.విద్యార్థులు సైన్స్ పట్ల అవగా హన పెంచుకోవడం వల్ల మూఢనమ్మ కాలనుపారద్రోలేఅవకాశం ఉందని, భవిష్యత్తులో శాస్త్రవేత్త లుగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జి మునీంద్ర, సిహెచ్ వనిత,భవాని శిరీష,జై సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యవతి,మహిళా సంఘం చైర్మన్ అరుణ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 46 వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలి



### -చైర్ పర్సన్ ను కోరిన 46వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఖుతేజ హసీబోద్దీన్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల పట్టణంలోని 46 వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని 46వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఖుతేజ హసీబోద్దీన్ శనివారం జగిత్యాల మునిసిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో 46వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఖుతేజ హసీబోద్దీన్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా 46వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఖుతేజ హసీబోద్దీన్ మాట్లాడుతూ పట్టణంలోని 46 వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, కుక్కల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, వార్డులోని కుక్కలను పట్టి ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసం దృష్ట్యా మైనార్టీ వార్డుల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నీటి సరఫరా చేయాలని కోరారు.

## మాజీ జడ్పీ చైర్ పర్సన్ పరామర్శ



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 28 :** జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట గ్రామానికి చెందిన పెంబట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి తిరుపతి తండ్రి రాజమల్లు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, గుల్లపేట్ మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి, వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ తదితరులున్నారు.

## కంబాల అంజయ్యకు సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 28 :** జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కంబాల అంజయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయన ను మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వాటర్ సప్లయ్ విభాగం లో విధులు నిర్వర్తించిన అంజయ్య సేవలు మరవలేనివని కొ నియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, ఏఈ అనిల్, జేఏవో గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించినట్లు జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు.సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సాంకేతికతను అనుసంధానం చేసి,అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు.టోల్ ఫ్రీ నంబర్ 1912 అని



వెల్లడించారు.కొత్తగా వచ్చే ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై 1912 ముంద్రించి ఉంటుందని చెప్పారు.ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్లు,విద్యుత్ సరఫరా అంతరాయాలు,బిల్లుల్లో ఉన్న హెచ్చు తగ్గులు,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్,విద్యుత్ మీటర్ల మార్పు,కొత్త సర్వీసుల మంజూరు,పేరు మార్పు,కేటగిరీ మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల పరిష్కారానికి వినియోగదారులు 1912 ను సంప్రదించి సేవలు పొందవచ్చని సూచించారు. వినియోగదారుడు 1912కు ఫోన్ చేసిన వెంటనే ఫిర్యాదు నమోదు చేయబడుతుంది.నమోదు వివరాలు సంబంధిత అధికారికి తక్షణమే పంపబడతాయన్నారు.అదే సమయంలో ఫిర్యాదు దారునికి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని అందజేస్తారు.సంబంధిత అధికారి ఫిర్యాదును పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. 1912పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం సమీక్షిస్తారని పేర్కొన్నారు. నిరంతర సమీక్షల ద్వారా ఫిర్యాదుల త్వరిత పరిష్కారం సాధ్యమవుతుందని,వినియోగదారుల అభిప్రాయాలను కూడా సేకరిస్తూ సేవల మెరుగుదల పై చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 ఎంతో దోహదపడుతుందని వివరించారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు పాత్రికేయులను ఆహ్వానించాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** ప్రతినెల జరిగే మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి పత్రిక విలేఖరులను ఆహ్వానించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల పట్టణంలోని 50 వార్డు కౌన్సిలర్ ముల్కస్తం లావణ్య మహేష్ శనివారం నాడు మున్సిపల్ చైర్ పర్సన్ కు ఒక వినతిపత్రం అందించారు. అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల మాదిరిగానే మున్సిపల్ సాధారణ సమావేశాలకు



కూడా పత్రికా విలేఖరులను ఆహ్వానిస్తే, సమావేశంలో తీసుకునే నిర్ణయాలు పారదర్శకంగా ఉండి,సమిష్టి నిర్ణయాలు పట్టణ ప్రజలకు కూడా తెలియపరచడం జరుగుతుందన్నారు. వివిధ వార్డులలో జరిగే,జరుగబోయే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కూడా అవగాహన కలుగుతుందని, గతంలో కూడా మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం ప్రత్యక్ష ప్రసారం చేసిన ఆనవాయితి ఉందన్నారు. ఆ సమయంలో ప్రజలకు మున్సిపల్ ఎజెండా అంశాలు, నిర్ణయాలు,అభివృద్ధి గురించి ప్రజలందరికి ఒక అవగాహన కలిగి, తప్పుడు సమాచారం, తప్పుడు ప్రచారాలు ప్రజల్లోకి వెళ్ళకుండా నిరోధించగలిగిందన్నారు. స్థానిక సంస్థలు స్వయం ప్రతిపత్తి కలిగి అన్ని నిర్ణయాధికారాలు తీసుకునే అవకాశం ఉన్నందున పత్రిక విలేఖరులను ఆహ్వానిస్తే బాగుంటదని తన వ్యక్తిగత అభిప్రాయమని ఆ దిశగా ప్రజాప్రతినిధులందరి అభిప్రాయం సేకరణ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని లావణ్య కోరారు.

# ప్రణాళికబద్ధంగా జగిత్యాల అభివృద్ధి చేసుకుందాం

**-కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదనలు పంపాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** ప్రణాళికబద్ధంగా జగిత్యాల అభివృద్ధి చేసుకుందామని, కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదనలు పంపాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల మున్సిపల్ పాలకవర్గ సమావేశాన్ని చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదనలు పంపాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దే దుకు కృషి చేయాలన్నారు.రాబోయే ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమ న్నారు.అనంతరం చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తుందని, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధిచ ేస్తామన్నారు.రాబోయే పండుగలను ఆహ్లాదభరిత వాతావరణం లో జరపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. రంజాన్ పండుగ ఏర్పాట్లకు రూ.18.31లక్షల నిధులు, శ్రీరామనవమి పండుగకు రూ.11 లక్షల నిధులను,ఉగాది పంచాగ శ్రావణ కార్యక్రమానికి నిధులు కేటాయించామన్నారు. యంత్రాల కొనుగోలుకు రూ.542.37 లక్షలను, 2026-27 సంవత్సరానికి అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించడానికి రూ.852లక్షలను కేటాయించామన్నారు. సమావేశంలో 11అంశాల ఎజెండాను సభ్యులు ఆమోదించారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మునీరొద్దీన్, కౌన్సిలర్లు, కమిషనర్ స్పందన, తహసీల్దార్ రామ్మోహన్, అధికారులు ఆనంద్, అనిల్, లక్ష్మి, శ్రీనివాస్, అశోక్, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వితంతువు పెన్షన్లను మంజూరు చేయాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** తెలంగాణ ప్రభుత్వం వితంతువు పెన్షన్లను మంజూరు చేయాలని కోరుతూ శనివారం మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో భర్తను కోల్పోయిన మహిళలను చిన్నచూపు చూడకుండా



తెలంగాణ ప్రభుత్వం వితంతువు పెన్షన్లను మంజూరు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు రూ.4016కు పెంచాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఇప్పటికే మహిళలకు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందిస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి వితంతువు పెన్షన్లను మంజూరు చేసి రూ.4016కు పెన్షన్లు పెంచాలని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

## నిరుపేద వృద్ధుడి వైద్యానికి 1.26 లక్షలు విరాళాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**



ఒకవైపు పక్షవాతంతో ఇబ్బందులు పడుతుండగా మరో వైపు ఇటీవల జారి పడడంతో కాలు విరిగి మంచాన బారిన పడిన ఓ నిరుపేద వృద్ధుడికి సామాజిక మిత్రులు రూ.1.26 లక్షలు విరాళాలు అందించారు. కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా కేంద్రం చెందిన యోగప్ప, నర్సమ్మ వృద్ధ దంపతులు అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. యోగప్పకు పక్షవాతం సోకడంతో కుడి చెయ్యి పనిచేయడం లేదు. భార్య నర్సమ్మ కొందరి ఇళ్లలో బట్టలు ఉతుకుతూ, కుటుంబాన్ని నెట్టుకస్తుంది. యోగప్పకు కాలు విరడంతో శస్త్ర చికిత్సకు డబ్బులు లేక మంచానికే పరిమిత మయ్యాడు. యోగప్ప పరిస్థితిని తన మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి... ఫిబ్రవరి 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. దాతలు స్పందించి నర్సమ్మ బ్యాంకు ఖాతాకు రూ.1.26 లక్షలు విరాళాలు పంపించారు. దాతల సాయంతో శస్త్ర చికిత్స పూర్తి కాగా, మిగిలి డబ్బులతో తదుపరి వైద్య ఖర్చుల కోసం ఉపయోగించు కుంటారని రమేష్ తెలిపాడు.

## మాట నిలబెట్టుకున్న మున్సిపల్ కౌన్సిలర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 28 :** మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆ వార్డు కౌన్సిలర్ మాట నిలబెట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... మెట్ పల్లి పట్టణంలోని 15వ వార్డులో నివాసం ఉంటున్న శ్రీపతి రత్న అని మహిళ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ కౌన్సిలర్ అరిగెల అనూష రాకేష్ పటేల్ శనివారం ఆర్థిక సహాయం అంద జేశారు.వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష-రాకేష్ పేద కుటుంబంలో ఎవరైనా మరణిస్తే తక్షణ సహాయం కింద రూ.5000 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా సైనిక్ ఫౌండేషన్ తరపున 25కిలోల బియ్యం బస్తా అందజేశారు.భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని,వార్డు ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటామని 15వ వార్డు బీజేపీ ఇంచార్జీ,సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరికెల రాకేష్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవానికి పిఎస్ఆర్‌కు ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ లో మార్చ్ 5 నుండి నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ పట్నాలు కళ్యాణమహోత్సవా నికి హాజరు కావాలని కోరుతూ మాజీ ఎంపీపీ,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు ను హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వెల్గటూర్ గౌడ సంఘం నాయకులు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ గౌడ సంఘం అధ్యక్షు లు గడ్డం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్,సంఘ నాయకులు నరేష్ గౌడ్, అశోక్ గౌడ్, బందెల నర్సయ్య గౌడ్, లక్ష్మీరాజం గౌడ్, రంగు రాజయ్య గౌడ్, గుండ జగదీశ్వర్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**-ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**
**సిఎం రేవంత్ రెడ్డన్న ఐదు లక్షలు మంజూరు చేయడం వల్ల ఇందిరమ్మ ఇల్లు కట్టుకోగల్గినాం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 28 :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పేదవాడి సొంతింటి కళ నెరవేర్చినారని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని ఏఎంసీ చైర్మన్ షేక సాబేరాబేగంగౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ముగ్గురికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు శారద తిరుపతి,లతా దేవయ్య అగుళ్ల స్వామిలు ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగంగౌస్ మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్లను ఉపసర్పంచ్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులను గృహప్రవేశాలకు ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు లబ్ధిదారులతో కలిసి టెంకాయలు కొట్టి శనివారం గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా షేక్ సాబేరాబేగంగౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో నియోజక వర్గంలో కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి విడుత 3600ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని గృహప్రవేశాల అనంతరం రెండవ విడత మరో 3600 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు త్వరగా ఇందిర ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేసుకోవాలని వారు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక నుండి మొదలు బిల్లుల వరకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పనులను అధికారులతో త్వరితగతిన పూర్తి చేయించడం జరిగిందన్నారు. సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించి గృహప్రవేశాలు చేయించాలని ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి,ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,గోగురి శ్రీనివాస్ రెడ్డి,చేపూరి రాజేశం గుప్తా,బండారి బాలెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ , అందే బాబయ్య అంది దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అందరికి స్వీట్లు తినిపించారు.

## డి ఎం గారు పోల్ వేశాం మా గ్రామాలకు బస్ సౌకర్యం కలిపించండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 28 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల బ్రిడ్జి వద్ద రోడ్డు పై ఎల్టీ విద్యుత్ లైన్ వైర్లు సరిచేసి పోల్స్ వేశాం మా గ్రామాలకు బస్ సౌకర్యం కలిపించాలని సిరిసిల్ల బస్ డిపో మెనెంజర్ కు అక్క పెల్లి బుగ్గ రాజేశ్వర తండా దుమాల సర్పంచులు మాదాసు స్రవంతి బాబు అజ్మీర తిరుపతి నాయక్ శర విందులు విజ్ఞప్తి చేశారు. వారం రోజుల క్రితం సర్పంచ్లు సిరిసిల్ల డిపో ఆర్టీసీ మేనేజర్ను కలిసి దుమాల అక్కపల్లి బుగ్గరాజేశ్వర తండా గ్రామాలకు బస్ అచ్చే విధంగా చుడాలి అని కోరారు అందుకు స్పందించిన డిఎం మాట్లాడుతూ దుమాల బ్రిడ్జి వద్ద రోడ్డు పై ఎల్టీ విద్యుత్ లైన్ వైర్లు కిందికి వుండటంతో పోల్స్ వేయిస్తే బస్ సౌకర్యం కలిపిస్తాం డియం వారికి హామీ ఇచ్చారు. సర్పంచులు వెంటనే సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి ఎడి ఎఈఈ దృష్టికి తీసుకువెళ్లి శుక్రవారం పోల్స్ వేయించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ కృష్ణ హరికి ఎడి ఎఈఈలకు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ పోల్ వేసి సర్పంచులు మాట నిలబెట్టుకోగా బస్సు సౌకర్యం కల్పించి డిపో మేనేజర్ మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నీటి సౌకర్యం లేక ప్రయాణికుల ఇబ్బందులు

**-కొత్త బస్టాండు నుండి పాత బస్టాండ్ వరకు మూత్రశాలల సౌకర్యం లేదు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 28 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం లో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు మూత్రశాలల సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నా పట్టించుకునే నాథులే లేరు. టిజి ఆర్టిసి ప్రయాణ ప్రాంగణం లో ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన మూత్రశాలలు మరుగుదొడ్లు నీటి సౌకర్యంలేక నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులు నానా ఇబ్బం దులకు గురి అవుతున్నారు. ప్రయాణ ప్రాంగణంలో నీటి సౌకర్యం కల్పించడం కోసం అప్పటి ఆర్టీసీ అధికారులు బోరు వేయించారు బోరుకు పంపుసెట్టు బిగించారు. ప్రస్తుతం ఆ బోరుకు పంపుసెట్టు లేదు పంపుసెట్టు ఎక్కడ ఉందో ఇప్పటికీ తెలియని పరిస్థితి ఉంది. దీంతో ప్రయాణ ప్రాంగణంలో నీటి సౌకర్యం లేక రెండు అద్దె షటర్ దుకాణాలు మరుగుదొడ్లు మూత్రశాలలు నిరుపయోగంగానే ఉన్నాయి. దుమాల గ్రామానికి చెందిన దినసరి స్వీపర్ నర్సమ్మ తాత్కాలిక వేతనంపై ప్రతిరోజు ప్రయాణ ప్రాంగణాన్ని శు భ్రపరుస్తుంది,ఆమే నీటి సౌకర్యం లేక మూత్రశాలలకు మరుగుదొడ్లకు తాళాలు వేసేసింది. ప్రయాణ ప్రాంగణం లో మూత్రశాలల మరుగుదొడ్ల పరిస్థితి ఇలా ఉందంటే కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండు వరకు వివిధ దుకాణ దారులు ఈ ప్రాంత ప్రజలు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతు న్నారు. పలుమార్లు స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి తీసుకుపోయిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడా శాసనసభ్యులు ఆది శ్రీని వాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి స్పెషల్ ఆఫీసర్,మండల తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్యల ఆర్టీసీ ఆర్ఎం డిఎంల దృష్టికి తీసుకుపోయిన మూత్రశాలల సమస్య ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోలేదు. మనిషికి మరుగుదొడ్ల,మూత్రశాలల సమస్య ఎటువంటిదో అర్థం చేసుకొని ఇప్పటికై నా పాత బస్టాండులో విద్యుత్ సబ్టేషన్ ప్రక్కన గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల సముదాయం పక్కన వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రద్ధ తీసుకొని మూత్రశాలల మరుగుదొడ్ల నిర్మాణం పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రయాణ ప్రాంగణంలో బోరుకు పంపుసెట్టు బిగించి నీటి సౌకర్యం కల్పించి అక్కడ కూడా మరుగుదొడ్ల మూత్రశాలల సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సీఎం కప్‌లో స్వర్ణ విజయం

**- పెద్దపల్లి కీర్తి పతాకాన్ని ఎగురవేసిన హన్సిక**
**- ఆర్చరీ పోటీల్లో హన్సిక రావుకు గోల్డ్ మెడల్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 28 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీలలో పెద్దపల్లి జిల్లా క్రీడాకారిణి రాచమడుగు హన్సిక రావు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. లక్ష్యాన్ని గురి చేసుకుంటే విజయం తప్పదని నిరూపించిన హన్సిక... యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచింది. ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో కచ్చితమైన లక్ష్యసాధనతో ప్రత్యర్థులను అధిగమించి రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి జిల్లా గర్వకారణంగా మారింది. గోదావరిఖనికి చెందిన హన్సిక రావు ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీ లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుతోంది. కష్టపడి సాధన చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర స్థాయి విజయాలు సాధ్యమేనని తన విజయంతో నిరూపించింది. హన్సిక సాధించిన స్వర్ణ విజయం పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి,తల్లిదండ్రులు వనజ, వేణు తదితరులు పాల్గొని హన్సికను అభినందించారు.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ సైన్స్ దినోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 28 :** ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం మరియు సైన్స్ దినోత్సవం స్థానిక మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ఫెస్టివల్ కార్యక్రమాన్ని కమాన్పూర్ సర్పంచ్ రంగు సత్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెన్ రెడ్డి కిషన్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము జంగపల్లి అజయ్ వార్డ్ మెంబర్ సత్యవతి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి ఫుడ్ ఫెస్టివల్ మల్యాల మహేష్ మెడగోని శ్రీనివాస బిజెపి మండల అధ్యక్షులు సతీష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తీసుకొచ్చినటు వంటి తినుబండాగారాలు ఎంత రుచి కరంగా ఉన్నాయని కార్యక్రమానికి వచ్చినటువంటి ముఖ్య అతిథులు ,పోషకులు ఎంతగానో ఆనందపడ్డారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు షాపులో మరియు రోడ్డుపై నుండి తినుబండా గారెలు తిన్నట్లయితే విద్యా ర్థుల యొక్క ఆరోగ్యం చెడిపోతుందని పలువురు తెలిపారు ఇలాంటి కార్య క్రమం ద్వారా విద్యార్థు లకు మంచి రుచికరమైనటు వంటి వంట పదార్థాలు పిల్లలకు పోషకా హారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్ర మంలో వచ్చినటు వంటి డబ్బును మండల కేంద్రంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి వారికి అందించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి భూలక్ష్మి గౌతమి చామంతి నాగరాణి సుమ రజిత సంధ్య పాల్గొన్నారు.



## ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 28 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఆయన కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు,పీట్ల గోపాల్ అంబిరీ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త జెడ్పిటిసి ఎంపిటిసిలను తప్పకుండా గెలిపించాలని సూచించారు.



# పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , ఫిబ్రవరి 28 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన నలుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటుఅడిషనల్ డీసీపీ ఏఆర్ భీంరావు, ట్రాఫిక్ పి.ఎస్. నుండి ఎస్సై ఇషాక్, స్పెషల్ బ్రాంచ్ నుండి ఎస్సై విజేందర్ రావు,త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై మోయిద్ అలీ పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ సీపీ గౌష్ ఆలం ముఖ్య



అతిథిగా హాజరై,పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు.అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని,ఆ సహకారం వల్లే వారు సమర్ధవంతం గా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.సీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన నలుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.వారికి జ్ఞాపికలను అందజేసి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ ,రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు రోజులు చాలవు,వారం రోజుల పెరోల్ ఇవ్వండి

**-గాదె ఇన్నయ్య తండ్రి సాల్మన్ రెడ్డి కన్నుమూత**
**-కొడుకు జైల్లో ఉన్నప్పుడే మొన్న తల్లి,నేడు తండ్రి మృతి**
**-వారం పెరోల్ కోసం ఇన్నయ్య పోరాటం**





**హైదరాబాద్,ప్రతినిధి,ఫిబ్రవరి 28 :** తన తండ్రి సాల్మన్ రెడ్డి కర్మకాండ, ఇతర కార్యక్రమాలు అన్ని కలిపి జరపడానికి రెండు రోజులు చాలవని గాదె ఇన్నయ్య కోర్టును కోరారు. శనివారం ఎన్ఐఏ ఆధ్వర్యంలో కోర్టు గాదె ఇన్నయ్యకు రెండు రోజుల పేరోల్ మంజూరు.అమ్మ చనిపోయినప్పుడు ఇబ్బంది పడ్డాను రెండు రోజులు సరిపోవు వారం రోజుల పాటు గడువు ఇవ్వండి అంటూ తెలంగాణ ఉద్యమ నేత గాదె అన్నయ్య ఎన్ ఐ ఏ కోర్టును అభ్యర్థిస్తూ శనివారం మళ్లీ పిటిషన్ దాఖలు చేశారు.గాదె ఇన్నయ్య తండ్రి శనివారం ఉదయం కన్నుమూశారు. దీనిపై అడ్వకేట్ బృందం కోర్టు నుంచి వారి తండ్రి అంతక్రియల కోసం అను మతి ఇవ్వాల్సిందిగా పిటీషన్ వేయడం తో రెండు రోజులు అనగా గంటల పాటు అనుమతించారు.అయితే తన తల్లి కూడా గత రెండు నెలలకు మం ణించిన సమయంలో ఇలాగే రెండు రోజులు గడువు ఇచ్చారని తాను కార్య క్రమాలను పూర్తి చేసుకోలేక పోయానని ఆవేదన చెందారు.అలా కాకుండా ఈసారి వారం రోజులపాటు గడువు ఇవ్వడం ద్వారా దశదినకర్మలను ఇతర కార్యక్రమాలు అన్నింటికి పూర్తి చేసుకో వడానికి సమయాన్ని కేటాయించాల్సిం దిగా కోర్టును కోరుతూ ఇన్నయ్య మరో పిటిషన్ దాఖలు చేశారు.ఈ మేరకు తన కుటుంబ సభ్యులకు ఈ సమాచా రాన్ని తెలియజేస్తూ తండ్రి భౌతిక కాయాన్ని ఫ్రీజ్‌లో భద్రపర చాల్సిందిగా సూచించారు.ఇన్నయ్య కోరిక మేరకు అడ్వకేట్స్ తిరిగి మరో పిటిషన్ దాఖలు చేశారు.అందులో తమ పిటీషనర్ ఇన్నయ్య పోలీసులకు పూర్తిగా అందు బాటులో ఉంటూ రోజుకు రెండుసార్లు స్టేషన్కు వెళ్లి కండిషన్ బెయిల్ నిబంధ నలను పాటిస్తారని ఎటు పారిపోయే అవకాశం కూడా లేదని మానవత కోణంతో ఆలోచించి వారంరోజుల పాటు పెరోల్ మంజూరు చేయాల్సింది గా కోరుతూ పిటిషన్ సమర్పించారు .కోర్టుఏవిధంగా స్పందిస్తుందో చూడాల్సిందే.!

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**-బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 28 :** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగిసి 25 రోజులు దాటుతున్నా.. క్యాబినెట్ సమావేశంలోనూ ఆ ప్రస్తావన లేదని తెలిపారు. "రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదన్నారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డికి.. మూసీ సుందరీకరణకు, ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు వేల కోట్ల నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?" అని ప్రశ్నించారు. ఇకనైనా రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. యూరియా కొనుగోలుకు యాప్ లింకు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాప్ తో సంబంధం లేకుండా రైతులు నేరుగా యూరియా కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య నాయకులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎండి వకీల్ ను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా నాయకులు ఎండి మహమూద్, సాహెబ్ బాబు, సుగుణాకర్, శ్రవణ్, రమణ, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, ఉద్యోగులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన



**చురకలు,విలేకరి,ముస్తాబాద్, ఫిబ్రవరి 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల, ముస్తాబాద్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఘనంగా సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాస్త్ర సూత్రాలను ప్రతిబింబించే విధంగా అనేక సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు, సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథాన్ని ప్రతిబింబించాయి. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక అభివృద్ధి, దైనందిన జీవితంలో శాస్త్ర వినియోగం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి అందరినీ ఆకట్టుకుంది.


## పంచాయితీ కార్యదర్శి పదవి విరమణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,ఫిబ్రవరి 28 :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఎంపీడీవో గుండోజు సత్తయ్య పంచాయతీ త్రీ గ్రేడ్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎండి జాఫర్ శనివారం పదవి విరమణ పొందారు.ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన జాఫర్ ప్రస్తుతం అదే గ్రామంలో విధులు నిర్వహించాడు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవి విరమణ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో కార్యాలయంలో జాఫర్ సుల్తానా దంపతులకు అధికారులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం ,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి నర్సాగౌడ్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రేష్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి,శంకర్ వివిధ గ్రామాల పంచాయతీ సర్పంచ్ లు మాదాసు స్రవంతి బాబు,సిర్రం నాగరాజు యాదవ కార్యదర్శులు కాంగ్రేస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో నాటు బాంబు పేలుడు

**-పాడి గేదెకు తీవ్ర గాయాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది.పొలంలో పెట్టిన నాటు బాంబు పేలడంతో మేతకు వెళ్లిన పాడి గేదె తీవ్రంగా గాయపడింది. భారీ శబ్దంతో పేలుడు సంభవించడం తో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.గాయపడిన గేదెకు పశు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన నాటు బాంబు కావచ్చుని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# జగిత్యాలలో నలంద హైస్కూల్ సైన్స్ ఫెయిర్ విజయవంతం

**-రోబోటిక్స్ నుంచి పర్యావరణం వరకు...విద్యార్థుల సృజనాత్మకత**



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి 28 :** వాణినగర్‌లోని నలంద హైస్కూల్ (నర్సరీ నుంచి 10వ తరగతి వరకు) ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు."లెట్స్ హావ్ ఫన్-సైన్స్ ఫెయిర్" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.నర్సరీ నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు,సృజనాత్మక ప్రయోగాలు,వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు .పర్యావరణ పరిరక్షణ,విద్యుత్ సంరక్షణ ,రోబోటిక్స్,భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు విశేషంగా ప్రశంసలు అందుకున్నాయి.పాఠశాల కరస్పాండెంట్ షాజీ థామస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనాశక్తిని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రధానోపాధ్యాయు రాలు సినీ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు.జోష్నా, లావణ్య,రత్నమాల,వైష్ణవి విద్య,రోజా, రమ్య,శిరీష,శ్యామల,సుదీష్, తులసి రామ్,ఎం.డి.తస్నీం తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం విజయ వంతం కావడానికి సహకరించిన అందరికీ నలంద స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## మాజీ జడ్పీ చైర్పర్సన్ ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** మల్యాల మండలంలోని లంబాడిపెల్లి గ్రామంలో శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు లంబాడి పల్లె సర్పంచ్ మరాటి సంధ్యారాణి సత్తన్న, ఆలయ కమిటీ సభ్యులు రమేష్, తిరుపతి, గోవర్ధన్, గంగారెడ్డి, శ్రీనివాస్, రాకేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మీ నారాయణ, చంద్రయ్య, వెంకటేష్, వెంకన్న, అంజన్న, లక్ష్మారెడ్డి, రోహిత్, తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 28 :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,తాజా మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధా ఆది రెడ్డి,మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్, నాయకులు తంగేళ్ల రమేష్,కొయ్యేడి మహిపాల్, బొడ్డం అంజిరెడ్డి,కాటిపేల్లి గంగా రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్ పర్సన్ పరామర్శ




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట గ్రామానికి చెందిన పెంబట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి తిరుపతి తండ్రి రాజమల్లు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, గుల్లపేట్ మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి, వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ తదితరులున్నారు.

## వేంపేటలో సిసి కెమెరాల ఏర్పాటు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 28 :** మండలంలోని వేంపేట్ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామ పంచాయతీ మరియు గ్రామాభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు సాంకేతిక కారణాల వల్ల పనిచేయకపోవడం,ఈ మధ్య కాలంలో దొంగల భయం పెరగడంతో పోలీసు శాఖ అప్రమత్తం చేశారు.పోలీసుల సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన కూడళ్లు,వీధుల వెంబడి అత్యాధునిక సీసీ కెమెరాలను బిగించారు.ఈ మేరకు సర్పంచ్ గోరుమాంతుల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామస్తుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత అని, దొంగతనాల నివారణకు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పోలీసుల సూచనలతో గ్రామాన్ని సురక్షితంగా మార్చేందుకు గ్రామకమిటీ సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామభివృది కమిటీ అధ్యక్షులు ఏలేటి వినోద్ రెడ్డి,బండారి సత్తయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్‌లో సైన్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సుమారు 250 సైన్స్ ఎగ్జిబిట్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి.చిన్నారులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ పర్యావరణం, టెక్నాలజీ, శక్తి సంరక్షణ, స్మార్ట్ మోడల్స్ వంటి విభాగాల్లో వివిధ శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో సైన్స్పై ఆసక్తి పెంపొందితే పరిశోధనాత్మక ఆలోచనలు అభివృద్ధి చెందుతాయని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లల సమగ్ర అభి వృద్ధికి సైన్స్ మరియు మ్యాథ్స్ టాలెంట్ ఎగ్జిబిషన్లు ఎంతో అవసరమని, ఇవి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు,పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు,హరిచరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యా యులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ వేణిటాలెంట్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.దేశ శాస్త్రరంగానికి విశేష సేవలు అందించి భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చిన మహానుభావుడు చంద్ర వెంకట రామన్ ఆవిష్కరణకు గుర్తింపుగా జరుపుకునే సైన్స్ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు వివిధ రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్, ఎక్స్పరిమెంట్స్ చార్ట్ వర్కులు తయారు చేసి ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే సైన్స్ ఉపాధ్యాయులు సైన్స్ ప్రాముఖ్యత విశిష్టత గురించి ఉపన్యాసించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం సైన్స్ బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.అలాగే సైన్స్ మోడల్ తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి,ప్రిన్సిపల్ జ్యోతి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫిరోజు,కిరణ్,రాము,స్వప్న, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 28 :** మెట్‌పల్లి మండల మెట్ల చిట్టాపూర్ గ్రామాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శనివారం అదే గ్రామానికి చెందిన కొడిమ్యాల రాజేష్ పరీక్ష సామాగ్రిని అందజేశారు.విద్యార్థులు పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరుని తీసుకురావాలని అన్నారు.ఇందులో సర్పంచ్ అరుణ, ఉపాధ్యాయ బృందం, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక లు నిర్వహించారు.పాఠశాల సామాన్య శాస్త్రం ఉపాధ్యాయు రాలు కళ్యాణి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సైన్స్ ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించి అవగాహన కల్పించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.సైన్స్‌కు సంబంధించిన ఆర్టికల్స్, ప్రయోగాలను విద్యార్థులు స్వతహాగ తయారు చేసి ప్రదర్శించాలని, మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశీలించి "లో కాస్ట్ నో కాస్ట్ "మెటీరియల్‌తో ప్రయోగాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్,వనజ, ఆండాళ్,రజిత,సంధ్య,మల్లీశ్వరి,రజిత,అంజలి,మంజు భార్గవి, అనూష,వి.శిరీష ,కార్తిక, స్వప్న, సువర్ణ,శిరీష,మానస,అనిత, కీర్తి విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ "వందన్"

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి,28 :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని ప్రొఫెసర్ కే.శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్, జేఎన్టీయూహెచ్,కొండగట్టు,వడ్లూరి సరిత శ్రీనివాస్,చైర్ పర్సన్,చొప్పదండి పరిపాలక సంఘం,అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో "వందన్" పేరుతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ టైనిటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శాస్త్రోక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని తద్వారా విజయాలను సొంతం చేసుకోవచ్చని వారు అభిప్రాయపడ్డారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చాలా కృషి చేయాలని మరియు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విషయాల పట్ల విస్తృతంగా అవగాహనను పెంపొందించుకొని అగ్రగామిగా



నిలవాలని వారు సూచించారు.యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నతమైన స్థానాలలో స్థిరపడి సమాజానికి ఆదర్శంగా ఉండాలని వారు చెప్పారు.భారత దేశ సాంకేతిక రంగంలో అనేక విప్లవాత్మక అభివృద్ధి నమోదు చేస్తున్నదని మరియు వివిధ ఆవిష్కరణల ద్వారా భారతదేశానికి ప్రపంచ పటంలో ప్రత్యేకమైన స్థానం ఏర్పడుతున్నదని హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి నూతన ఆవిష్కరణలకు ఆసక్తిని పెంపొందించుకోవాలని మరియు పుస్తక పఠనాన్ని అలవర్చుకొని విషయాల పట్ల పట్టు సాధించాలి.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలు చాలా ప్రశంసనీయ మైనవని ప్రత్యేకంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తుకై ప్రత్యేక ప్రణాళికను రూపొందించడమే కాకుండా వాటిని తప్పకుండా అమలు పరచడం ద్వారా నేడు అల్ఫోర్స్ విద్యాసంస్థలు తెలంగాణ విద్యారంగానికి తలమానికం అయినామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు.విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కలిగి ఉండాలని మరియు వాటిలో పాల్గొనడం ద్వారా ఆసక్తి పెంపొందించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి నాణ్యతమైన విద్యానందిస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల చారిత్రాత్మక విజయాలకు తోడ్పాటునందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ప్రధానంగా అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ప్రత్యేకంగారాను ముంబాయికి రాను, మన తెలంగాణ రాష్ట్రం మన బోనాలు మన పండుగ,సువ్వి సువ్వి సువ్వాలమ్మ, అవురా అమ్మకచెల్ల, చెక్ దే ఇండియా తదితర నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**-గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు**

**-మంథనిలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) ఫిబ్రవరి 28 :** నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ- వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు.నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 , రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీ-వర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏ.ఐ. బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కళ్యాణోత్సవ వేడుకలలో భాగంగా శని వారం ఉదయం దేవస్థానంలో సాంప్ర దాయ ప్రత్యేక పూజలొనరించారు. దేవస్థానం ఎసిఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల మార్గదర్శకత్వంలో యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్య,వేద పండితులు రమేశ శర్మ,నంబి శ్రీనివాసా చార్య,నేరెళ్ళ శ్రీనివాసాచార్య,రమణా చార్య,నరసింహ మూర్తి,వామన్,కిరణ్, వంశీ,విజయ్,మోహన్,తదితర అర్చకు లు, వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం మునుముందుగా ధ్వజారో హణం, ఉత్సవ సందర్భంగా ప్రత్యేక గరుడ స్థంభ పునఃప్రతిష్ఠ,రుక్,యజుర్, సామాధర్వణ వేదాలతో,నలు వైపులా వేద పురుషుల ఆవాహనం,అష్ట దిక్పాలకుల ఆహ్వానం,శేష గద్యము, గరుడ గద్యము,మహాసంకల్పం,అష్ట దిగ్బలులు, బలిహరణాలు,అన్న ప్రాణ మనో విజ్ఞానా నంద మయముచే సంతానాభిలాషులకు గరుడ దేవాను గ్రహానికై ప్రసాద వితరణ ఆది కార్యక్రమాలను సనాతన పద్ధతిలో నిర్వహించారు.

**జానపద గీతాలతో, భక్తజన సందోహంతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహటరీత్సవ సందర్భంగా శని వారం ధర్మపురి పట్టణం భక్తజన సందోహంతో కిటకిట లాడింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా పాప లయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగో: గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్ర, సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలాపనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన అసంఖ్యా క భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, కళ్యాణానికి దైవాల దర్శనార్థం బారులు తీరి వేచి నిలుచున్నారు. కళ్యాణోత్సవ సందర్భంగా దేవస్థానంలోని ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య ధ్వజారోహణాది కార్యక్రమాలను వేద పండితులు రమేశ శర్మ సంబంధిత ఆలయాల అర్చకులు, దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. దేవస్థానంలో తాత్కాలిక టెంట్లు, క్యూలైన్లు విద్యుత్ దీపాలు, వివిధ స్టాల్సును ఏర్పాటు చేశారు. జగిత్యాల ఆర్టీసీ డిపో శిబిరం పక్షాన వివిధ డిపోల నుండి నడిపిన ఆర్టీసి బస్సులను రద్దీకి అనుగుణంగా క్రమ బద్ధీకరించారు. మున్సిపల్ పక్షాన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ దర్శకత్వంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహా రెడ్డి, పర్యవేక్షణలో ఎస్ ఐ మహేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగకుండా బందోబస్తు నిర్వహించారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రేయోగానంద. ఉగ్ర లక్ష్మీనరసింహ, శ్రీవెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి వారల కళ్యాణ మహోరీత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పక్షాన జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు పట్టు వస్త్రాది కానుకలను సమర్పించారు. 13 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్స వాల సందర్భంగా దేవస్థానానికి చేరుకున్న జిల్లా కలెక్టర్, దేవ స్థానం ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల, సూపరింటెండెంట్ కిరణ్, ముఖ్య అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, అర్చకులు సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్థానిక ఇసుక స్థంభ ప్రవేశ ప్రదేశం నుండి దేవస్థానం వరకు మంగళ వాద్యాలు తోడురాగా సాంప్రదాయ దుస్తులు ధరించిన కలెక్టర్ పట్టు వస్త్రాలను తలపై పెట్టుకుని నడిచి వెళ్ళారు. ప్రధాన దైవమైన యోగానంద నారసింహాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజాదికాలలో పాల్గొన్నారు. కలెక్టర్ తో పాటు ఆర్డీఓ మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, సి ఐ రాం నరసింహా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు వెంట ఉన్నారు. అన్ని ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకుని, పట్టు వస్త్రాలు సమర్పించారు. కలెక్టర్ ను స్వామి, అమ్మవార్ల శేషవస్త్ర సన్మానితులు గావించి, ప్రసాదం అందజేశారు. అర్చకులు, పండితులు వైదికాశీస్సులు గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.